క్లుప్తంగా

'దళారులను నమ్మి మోసపోవద్దు'

రాజోళి: మండలంలోని పచ్చర్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులకు విక్రయించి మోసపోవదన్నారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2,320, సాధారణ రకానికి రూ. 2,300, సన్న రకాలకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జోగుళాంబ ఆలయ కమిటీ సభ్యుడు విశ్వనాథ్ రెడ్డి, రజాక్, మౌలాలి, రాజారత్నం తదిదరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

గట్టు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులకు మంగళవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణారెడ్డి భూమి పూజ చేశారు. సీసీ రోడ్డుకు రూ.20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మహెబూబ్‌పాష, బజారి,గాజుల సంతోష్, కృష్ణ, రాజుగౌడ్, ఉరుకుందు, యుగంధర్‌గౌడ్, గోవిందు, జయన్న, తిమ్మప్ప, లక్ష్మన్న, వడ్డే భీమేష్ పాల్గొన్నారు.

తాత్కాలిక కమిటీ ఏర్పాటు

ఉండవెల్లి: మండలంలోని కంచుపాడు గ్రామంలో మాలమహానాడు మండల కమిటీని ఎన్నుకున్నట్లు మాజీ సర్పంచ్‌లు నాగేష్, అయ్యస్వామి తెలిపారు. మంగళవారం కంచుపాడు గ్రామంలో మాలమహనాడు మండల అధ్యక్షుడిగా శ్రీరాములు, ఉపాధ్యక్షుడిగా బాలచంద్రుడు, కోశాధికారులుగా మద్దిలేటి, బాలస్వామి, కార్యనిర్వాహణాధికారిగా గోపాల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శేఖర్, నాగరాజు, వెంకటేశ్వర్లు, వసంతు, సూరి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

మల్దకల్: మండలంలోని అమరవాయి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థిని అక్షయ రాష్ట్రస్థాయి పెయింటింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచినట్లు పాఠశాల జీహెచ్‌ఎం నరేష్ తెలిపారు. హైదారాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పెయింటింగ్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. విద్యార్థినికి నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక..

ధరూరు: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ధరూరుకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. అండర్- 14 విభాగంలో గద్వాల జిల్లా తరఫున ధరూరు ఉన్నత పాఠశాలకు చెందిన తిరుమలేష్, ఉరుకుందమ్మ ప్రతిభ చాటినట్లు వారు పేర్కొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

గట్టు : భారత రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన వారోత్సవాల్లో సందర్భంగా మంగళవారం ఆరగిద్ద, గట్టు గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఆరగిద్ద గ్రామంలో ప్రత్యేక అధికారి రవికుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేష్‌లు పారిశుద్ధ్య కార్మికులతో పాటుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో 100 రోజులు పూర్తి చేసుకున్న కూలీలను సన్మానించారు. గట్టులోని పారిశుద్ధ్య కార్మికులతో పాటు ఉపాధి కూలీలను ఎంపీడీఓ చెన్న, ఎంపీఓ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు,పాల్గొన్నారు.

శిక్షణ తరగతులకు హాజరైన రైతులు



గట్టు: పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి మండలానికి చెందిన 30 మంది రైతులు హాజరయ్యారు. భవిష్య భారత్, ఎల్‌టీఐ మైండ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. చామంతి, జీవ నియంత్రణ పద్ధతులు, సేంద్రీయ ఎరువుల తయారీ, విత్తన శుద్ధి తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, హరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

రైతుల పాలిట విషం

రాజోళి: మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ రైతుల పాలిట విషమని వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు అన్నారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఇథనాల్ లాంటి ఫ్యాక్టరీలు గ్రామాల్లో పెట్టడం వల్ల వ్యవసాయం దెబ్బతినడంతో పాటు, రైతులు నష్టపోతారన్నారు. ఇలాంటి ఫ్యాక్టరీలు రాకుండా అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, పరమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంతోనే సుస్థిర పాలన

సాక్షి నెట్‌వర్క్: రాజ్యాంగంతోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమని పలువురు అధికారులు, నాయకులు, వక్తలు అన్నారు. జిల్లా వ్యాప్తంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్యంగ పీఠికను చదువుతూ ప్రయాణం చేయించారు. అనంతరం రాజ్యాంగ గొప్పతనం.. దానికి నాయకులు చేసిన కృషిని కొనియాడారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్‌నాయక్, ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్, తహసీల్దార్ నరేందర్, అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్, నర్సింహులు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నాగేశ్వర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలందర్ బాషా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, బీజేపీ కార్యదర్శిలు భగత్ రెడ్డి, ప్రదీప్ కుమార్‌లు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దొడ్ల లక్ష్మన్న, జూలెకల్ పంచాయతీ కార్యదర్శి సాత్విక, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



ఎస్పీ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది



అలంపూర్‌లో..



తూంకుంటలో..

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ధరూరు: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంఈఓ రవీంద్రబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలోని ఎంపీహెచ్‌ఎస్ పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ మహిళలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్దకల్: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్, జీహెచ్‌ఎం నరేష్ అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. బడి బయట విద్యార్థులను బడిలో చేర్పించాలన్నారు. వంట గది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు పరమన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



అమరవాయిలో మాట్లాడుతున్న జీహెచ్‌ఎం నరేష్

కేటీదొడ్డి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఇర్కిచేడు, ఇర్కిచేడు తండా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు



గద్వాల రూరల్: వసతిగృహాల నిర్వహణపై నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని పుటాన్‌పల్లి గిరిజన సంక్షేమ వసతిగృహంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని సూచించారు. ఆహారంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతిగృహం పరిసరాలతో పాటు వంటగది, స్టోర్‌రూంలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

గద్వాల అర్బన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్‌లో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వరంగంలోని సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, మార్కెట్ యార్డులను మోదీ ప్రభుత్వం ఆదానీ, అంబానీల కార్పొరేట్ కంపెనీలకు అద్దెకు ఇస్తుండటంతో పాటు కార్పొరేట్ సంస్థలకు రూ. 16.6లక్షల కోట్ల అప్పులను మాఫీ చేసిందని ఆరోపించారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి తీరని అన్యాయం చేస్తోందన్నారు. కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలతో దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు మద్దతు ధరలు కల్పిస్తూ.. రుణమాఫీ చట్టం తేవాలని, ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న, సీఐటీయూ నాయకులు నర్సింహ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజు, సీఎంఎస్ రేవతి పాల్గొన్నారు.

గద్వాలన్యూటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఏఐఐఈఏ గద్వాల ఎల్‌ఐసీ బ్రాంచ్ సెక్రటరీ బంగి రంగారావ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎల్‌ఐసీ కార్యాలయంలో భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ధరల పెరుగుదలను అరికట్టాలని, వ్యవసాయ దారులకు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

గట్టు : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ రంగాల ప్రైవేటు పరం చేస్తూ, వ్యవసాయ రంగాన్ని వినాశనం వైపు తీసుకెళుతున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహా జయన్న, వెంకటేష్, శాంతప్ప, ఆంజనేయులు, బద్రి తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల, కార్మికుల, ప్రజల హక్కులను కాలరాస్తోందని తెలంగాణ వ్యవసాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆశన్న, ఏమేలమ్మ, రూపవతి, భారతి, పుష్పవతి, చంద్రకాంతమ్మ, వెంకటస్వామి, ఎల్లన్నతదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులు పాటించాలి

మల్దకల్: మారుతున్న కాలానుగుణంగా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో రైతులకు సాగు విధానంపై అవగాహన కల్పించారు. చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. స్థానిక రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు సాగు విధానంపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈఓలు ఖాజాపాష, హారిక, జోహన తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కేటీదొడ్డి: మండల కేంద్రంలోని గురువారం ఎస్ఆర్ ఈజీఎస్ కింద మంజూరైన రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ నల్లా హనుమంతు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి హయంలో గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణమోహన్, డీఈ లక్ష్మణ్, ఉరుకుందు, గోవిందు, నసీర్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉండవెల్లి: మండల కేంద్రంలో పశువుల షెడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే విజయుడు భూమి పూజ చేశారు. మంగళవారం సోంటి శ్రీనువాసులు ఇంటి వద్ద ఉపాధి హామీ పనుల్లో భాగంగా పశువుల షెడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రైతులు, ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ పుల్లారు, బొంకూరు గ్రామాల్లో ఉపాధీ హామీ పనుల్లో భాగంగా పలు నిర్మాణాలను ప్రారంభించారు. అనంతరం కార్మికులకు, వన సేవకులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అంజనేయ రెడ్డి, ఏపీఓ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి అశోక్, టీపీ రామచంద్రుడు, నాయకులు పరమేశ్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజశేఖర్, సుంకన్న, శ్రీనువాసులు, కతాల్, లోకారెడ్డి, ఎక్బాల్, వన సేవకులు పాల్గొన్నారు.



భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

స్టడీ మెటీరియల్ పంపిణీ

శాంతినగర్ : వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూత్ ఫర్ సేవా సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహ, యూత్ ఫర్ సేవా సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు వీరేశప్ప, మధు, శ్రీను, మాసుమ్, నరసింహులు, సత్యనారాయణ, రాధాలక్ష్మీ, గౌరి, కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



అలంపూర్: హైదరబాద్‌లోని సచివాలయంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ సెక్రటరీ, తెలంగాణ సెక్రటేరియట్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.ఆర్.ఎస్.ప్రసన్న కుమార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సందీప్, సతీష్, శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు



గద్వాల రూరల్: మండలంలోని జిల్లెడబండలో ఆర్టీసీ బస్ ఆపకపోవడంతో విద్యార్థులు రోడ్డుపై ఆందోళన చేపట్టారు. జిల్లా కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలలకు వేళ్లేందుకు సయమానికి ఆర్టీసీ బస్ లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లెడబండ, మర్లపల్లి, సంగాల గ్రామాల వద్ద బస్ ఆపడం లేదన్నారు. అధికారులు బస్ సర్వీసులు పెంచాలని కోరారు.

ప్రజపాలన విజయోత్సవ సంబరాలు

మానవపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఐకేపీ రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనిని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ప్రారంభించారు. ప్రతి గ్రామంలో విజయోత్సవాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలి

శాంతినగర్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలని భరోసా కేంద్ర కో ఆర్డినేటర్ శివాణి అన్నారు. వడ్డేపల్లి పురపరిధిలోని శాంతినగర్ పట్టణంలోని శ్రీవాణి పాఠశాల, బోధిని కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి దశలో ఎలాంటి ఆకర్షణలకు గురి కావద్దని, ఎలాంటి వేధింపులకుగాని, నిరాధరణకు గురైన బాలికలు, మహిళలు మౌనం వీడి పోలీసుల దృష్టికి లేదా భరోసా కేంద్రం దృష్టికి తీసుకురావాలన్నారు. బాల్య వివాహాలు, మూఢ నమ్మకాల వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బోధిని కళాశాల అధ్యాపకులు గజేందర్, ఉపాధ్యాయులు, భరోసా కేంద్ర సిబ్బంది కీర్తి, కవిత, శ్వేత, విద్యార్థినులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్ శివాణి

పహారా మధ్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

గద్వాల రూరల్: మండలంలోని బిరెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటులో అధికార పార్టీలోని రెండు వర్గాలు ఘర్షణకు దిగిన విషయం తెలిసిందే. మొదటగా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత వర్గానికి నెహ్రూ సంఘంలోని సుజాత టీం కొనుగోలు నిర్వహించేందుకు అనుమతించడంతో అన్ని ఏర్పాటును పూర్తి చేసి ఆ టీమ్‌కు తేమ, తూకం మిషన్, పుస్తకాలు అప్పగించారు. గురువారం వాళ్ల కేంద్రం ప్రారంభిస్తుండగా.. ఎమ్మెల్యే వర్గానికి చెందిన మరో మహిళ సంఘం వాళ్లు మాకే అనుమతులు వచ్చాయని, మీరు కొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి వీల్లేదని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాలు బాహాబాహికి దిగిన విషయం తెలిసిందే. అయితే అధికారులు మాత్రం గ్రామ సమాఖ్య సూచించిన సంఘంచే ప్రారంభించేందుకు మంగళవారం అన్ని ఏర్పాటు చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో చంద్రకళ, ఏపీఎం సుజాతలు కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. అయితే గత గురువారం జరిగిన ఘర్షణ పునరావృతం కాకుండా ఉండేందుకు సీఐ టంగుటూరి శ్రీనుతో పాటు ముగ్గురు ఎస్సైలు, కానిస్టేబుల్స్, ఎస్పీ, ఇంటలిజెన్స్ పోలీసులు పహారా కాశారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.



కొనుగోలు కేంద్రం వద్ద పోలీసుల పహారా

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

గద్వాల రూరల్: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు అన్నారు. మంగళవారం మండలంలోని ఈడిగోనిపల్లిలో ఆర్‌డీఎస్, కైలాస్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమరవాణ, సెల్‌ఫోన్‌తో కలిగే అనర్థాలు తదితర అంశాలపై వివరించారు. ఏదైన సమస్య తలెత్తినపుడు 1098కి సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు..

శాంతినగర్ : బాల్య వివాహాలతో ఎన్నో అనర్థాలు చోటుచేసుకుంటాయని కైలాస్ సత్యర్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ఎన్‌జీఓ లత అన్నారు. వడ్డేపల్లి మండల పరిధిలోని జూలెకల్‌లో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అందుకు ప్రోత్సహించిన వారికి జైలు శిక్ష అనుభవిస్తారన్నారు. అనంతరం బాలికలు, గ్రామ యువకులు, ఫౌండేషన్ సభ్యులు బాల్య వివాహాల నిర్మూలన కోసం క్యాండిల్స్ వెలిగించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సంగీత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, వెంకటేష్ యాదవ్, ఓబులేష్‌గౌడ్, మధు, పురుషోత్తం, అంజి, గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.



ఈడిగోనిపల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సొసైటీ సభ్యులు

అభివృద్ధి పనులకు భూమిపూజ

అయిజ: మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ వెంకటయ్య ఆధ్వర్యంలో అధికారులు, నాయకులు వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మహిళ శక్తి ఉపాధి భరోసా ప్రోగ్రాంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద ఉత్తనూరు గ్రామంలో పౌల్ట్రీ షెడ్ నిర్మాణం, చిన్న తాండ్రపాడు, నైరోజి క్యాంప్ గ్రామాల్లో పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముఖ్య అతిథిగా అలంపూర్ మార్కెట్ యార్డ్ కమిటీటి చైర్మన్ దొడ్డెన్న హాజరయ్యారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ రాజేష్ లాల్‌నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

గద్వాల రూరల్: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారిణి డాక్టర్ ఏంజెల్ అన్నారు. మంగళవారం మండలంలో గోన్‌పాడులోని కేజీబీవీలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీదేవి, సూపర్‌వైజర్ విజయభాస్కర్, ఏఎన్ఎంలు ఎలిజిబేత్, స్వరూప, రేణుక, కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

స్థలం విక్రయంపై చర్యలు తీసుకోవాలి

శాంతినగర్: వడ్డేపల్లి మండల పరిధిలోని తనగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కొన్న స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లు చేసి విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంతోష్‌కు గ్రామస్తులు, మాజీ ఎమ్మెల్యే గద్దం ప్రకాష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. 2003 ఫిబ్రవరి 20న జన్మభూమి కార్యక్రమంలో పాఠశాలకు స్థలం కావాలని అప్పటి ఎమ్మెల్యే గద్దం ప్రకాష్‌రెడ్డిని గ్రామస్తులు కోరారు. గ్రామానికి చెందిన రైతు బంగారు తిప్పారెడ్డికి చెందిన సర్వే నంబర్ 399/సీలో 0.13 గుంటలు, సర్వే నంబర్ 400/డిలో 1.15 ఎకరాలు మొత్తం 1.28 ఎకరాల భూమిని ఇస్తానని ముందుకు రాగా గ్రామస్తులంతా కలిసి రూ.40 వేలు చందా వసూలు చేసి అప్పటి ఎమ్మెల్యే గద్దం ప్రకాష్‌రెడ్డి సమక్షంలో స్థలాన్ని కొనుగోలు చేశారు. పొలాన్ని పాఠశాల పేరిట రిజిస్టర్ చేయాలని కోరగా అప్పటి వడ్డేపల్లి మండల తహసీల్దార్ సిద్ధిలింగాన్ని కోరగా రిజిస్ట్రేషన్ అవసరం లేదని, గ్రామ పాఠశాల పేరిట పట్టా మార్పి ప్రొసీడింగ్ ఇచ్చారన్నారు. పాఠశాల పేరిట ప్రొసీడింగ్ ఉండగా పొలం అమ్మిన రైతు బంగారు తిప్పారెడ్డి, గ్రామానికి చెందిన సీతారామిరెడ్డి ఇద్దరు కలిసి 25-07-2014న అట్టి స్థలాన్ని ప్లాట్లు చేసి అమ్ముకున్నారని గ్రామస్తులు తెలిపారు. పాఠశాల కోసం గ్రామస్తులందరూ కలిసి కొనుగోలు చేసిన స్థలాన్ని అక్రమంగా ప్లాట్లు చేసి అమ్ముకున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు పేర్కొన్నారు.

కనులపండువగా గంగమ్మ జాతర

రాజోళి: మండల కేంద్రంలో కొలువైన గంగమ్మ పండుగను మంగళవారం స్థానికులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తుంగభద్ర నది సమీపాన కొలువైన అమ్మవారికి స్థానికులు, గంగ పుత్రులు ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణం అత్యంత రమణీయంగా జరిగింది. మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఉపాధి పనులు పూర్తి చేయాలి

మానవపాడు: మండలంలోని ఆయా గ్రామా పంచాయతీలో నిర్వహిస్తున్న 26-11-2024 నుంచి 31-03-2025 సంబంధించిన ఉపాధి హామీ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.